క్లుప్తంగా

కేసీఆర్‌ను కలిసిన జెడ్పీటీసీ



మాజీ సీఎంను కలిసిన మహిపాల్

దౌల్తాబాద్‌: మాజీ సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట్ల మహిపాల్‌ కలిశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్‌ను ఇటీవల ఆ పార్టీ నాయకులను కలుస్తున్నారు. ఈ క్రమంలోనే జెడ్పీటీసీ కలిసి మండలంలోని పలు సమస్యలను కేసీఆర్‌కు వివరించానని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న భరత్‌కుమార్‌

కుల్కచర్ల: ఆలయ అభివృద్ధికి విరాళం అందజేయడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డిలు అన్నారు. బుధవారం కుల్కచర్ల ప్యాటగడ్డ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్‌ పార్టీ బ్లాక్‌ బి అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్‌ లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకురావడం సంతోషమన్నారు. ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం భరత్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్‌ పార్టీ అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, కాంగ్రెస్‌ మండల పార్టీ అధ్యక్షుడు అంజనేయులు, స్థానిక నాయకులు అంజిలయ్య, అంజనేయులు చందు, కండక్టర్‌ చంద్రయ్య, ఎల్లయ్య, బాలకృష్ణ, కుస్మసముద్రం బాబు పాల్గొన్నారు.

మార్కెటింగ్‌లో రాణిస్తే విశేష అవకాశాలు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీజీఎం ఆంజనేయులు

తాండూరు రూరల్‌: ఆసక్తి గల విద్యార్థులు మార్కెటింగ్‌ రంగంలో రాణించాలని సర్క్యులేషన్‌ హైదరాబాద్‌ బ్రాంచ్‌ డిప్యూటీ మేనేజర్‌ ఆంజనేయులు అన్నారు. మంగళవారం రాజీవ్‌గృహకల్ప సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సేల్స్‌ ప్రమోటర్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాక్షి దినపత్రికల్లో సేల్స్‌ ప్రమోటర్స్‌గా పని చేసేందుకు ఆసక్తిగల వారిని ఎంపిక చేశామని చెప్పారు. ఎదుటి వారిని ఆకట్టుకుని, మెప్పించే నేర్పు ఉంటే మార్కెటింగ్‌ రంగంలో రాణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌ రవీందర్‌, రంగారెడ్డి జిల్లా డిప్యూటీ మేనేజర్‌ శేఖర్‌రెడ్డి, హెచ్‌ఆర్‌ తేజ, తాండూరు ఎస్‌ఆర్‌ చేతన్‌కుమార్‌, కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

దోమ : ఆశవర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం నాయకుడు డిమాండ్‌ చేశారు. బుధవారం దోమ పీఎచ్‌సీలో దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని వాల్‌ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశవర్కర్లు గత పది సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశ వర్కర్ల పట్ల సానుకూలంగా స్పందించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అన్నారు.

సేవాలాల్‌ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

కుల్కచర్ల: సేవాలాల్‌ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని విద్యావంతుల వేదిక జిల్లా జేఏసీ కన్వీనర్‌ గాంగ్యానాయక్‌ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లుగా సేవాలాల్‌ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని కోరుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్‌ ప్రభుత్వం గిరిజన ప్రజల ఆరాధ్యదైవమైన సంత్‌ సేవాలాల్‌ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని కోరారు.

రమాబాయి జీవితం ఆదర్శం

అనంతగిరి: రమాబాయి అంబేడ్కర్‌ జీవితం అందరికీ ఆదర్శనీయమని పలువురు దళితసంఘాల నాయకులు అన్నారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏయం మెమోరియల్‌ ట్రస్ట్‌ అధ్యక్షుడు ఆనంద్‌, సీపీఎం జిల్లా కార్యదర్శి మైపాల్‌, కాంగ్రెస్‌ నాయకులు మల్లేశం, శ్రీను నాయక్‌, శ్రీకాంత్‌, రవి, ప్రవీష్‌, లక్ష్మయ్య, అనంతయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పత్తి పైసలందక పాట్లు



కోట్‌పల్లి పోస్టాఫీసు వద్ద గుమిగూడిన పత్తి రైతులు

- సిబ్బంది లేక నిత్యం ఇబ్బందులు
- కోట్‌పల్లి పోస్టాఫీసు వద్ద పడిగాపులు

బంట్వారం: పత్తిని విక్రయించిన రైతుల ఖాతాల్లోకి సకాలంలోనే డబ్బు జమ అవుతున్నప్పటికీ కోట్‌పల్లి పోస్టాఫీసులో మ్యాన్‌ పవర్‌ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. కోట్‌పల్లి మండలంలోని పోస్టాఫీసు 12 గ్రామాలకు సంబంధించి చాలా కాలం క్రితమే ఏర్పాటైంది. ప్రసుత్తం పత్తి విక్రయించే సీజన్‌ కావడంతో రైతులు కోట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌ కమిటీ పరిధిలోని రెండు కాటన్‌ మిల్లులకు అమ్ముతున్నారు. మిల్లు యాజమాన్యాలు సకాలంలోనే రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ చేస్తున్నప్పటికీ కోట్‌పల్లి పోస్టాఫీసులో సమస్యలు ఎక్కువగా ఉండడంతో డబ్బు చేతికి వచ్చే సరికి నెల రోజులు పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీరో అకౌంట్‌లో డబ్బు జమ కావడంతో డ్రా చేసేందుకు నిబంధనలు ఒప్పుకోవడం లేదు. ఈ నేపథ్యంలో రైతులు మళ్లీ కొత్త అకౌంట్‌ ఓపెన్‌ చేయాల్సి వస్తుంది. పోస్టాఫీసులో సరియైన ఇంటర్‌ నెట్‌, ఇన్వైటర్‌, జనరేటర్‌ సౌకర్యం లేక సమస్య మరింత తీవ్రమవుతుంది. అందులో సరిపోను స్టాఫ్‌ లేకపోవడంతో పోస్టుమెన్‌లే అన్ని పనులు చేయాల్సి వస్తుంది. సుమారు ఐదు వందల మందికి పైగా పత్తి పైకం సకాలంలో అందక నిత్యం పడిగాపులు కాస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులను సంప్రదించే ప్రయత్నం చేయగా అందుబాటులో ఎవరూ లేరు.

చర్యలు తీసుకోవాలి



కోట్‌పల్లి పోస్టాఫీసులోని పలు సమస్యల కారణంగా పత్తి రైతులకు సకాలంలో డబ్బు అందడం లేదు. సంబంధిత ఉన్నతాధికారులు సత్వరమే స్పందించి తగుచర్యలు తీసుకోవాలి. పోస్టాఫీసులో అవసరమై సౌకర్యాలు కల్పించాలి. లేనిచో పెద్ద ఎత్తున ధర్నా చేపడుతాం.

–శివకుమార్‌ ఖాతాదారు, కోట్‌పల్లి

పదిలో మంచి ఫలితాలు సాధించాలి

కాంగ్రెస్‌ నాయకుడు భరత్‌కుమార్‌



స్టడీ మెటీరియల్‌ అందజేస్తున్న భరత్‌కుమార్‌, నాయకులు

కుల్కచర్ల: పేద విద్యార్థులకు అండగా ఉంటామని కాంగ్రెస్‌ పార్టీ బ్లాక్‌ బి అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్‌ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులతో పాటుగా మండలానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండ ప్రణాళికగా చదువుకో వాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి దేవి, స్థానిక నాయకులు వెంకటయ్య, నర్సింలు, ఎల్లయ్య, బాబు, వినోద్‌, లాలు, కృష్ణ, వెంకట్‌, రాములు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

‘భారత్‌ రైస్‌’ హర్షణీయం

బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీలత



తాండూరు టౌన్‌ : భారత్‌ రైస్‌ పేరుతో కేంద్ర ప్రభుత్వం రూ. 29కే కిలో బియ్యం ఇవ్వడం హర్షణీయమని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహు శ్రీలత బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం తొలి విడతలో 5లక్షల టన్నుల బియ్యం విడుదల చేసిందన్నారు. జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్‌ సమాఖ్య, జాతీయ వినియోగదారుల సహకార సమాఖ్య, కేంద్రీయ భండార్‌ విక్రయ కేంద్రాల్లో 5, 10 కిలోల బ్యాగుల రూపంలో విక్రయిస్తారన్నారు. అంతేకాకుండా ఆన్‌లైన్‌లో కూడా ఆర్డర్‌ చేయవచ్చన్నారు.

బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోండి



ధారూరు: సీఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ధారూరు: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, అవమానపర్చిన మాజీ బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలని బుధవారం కాంగ్రెస్‌ నాయకులు ధారూరు సర్కిల్‌ సీఐ రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. బాల్కసుమన్‌ సీఎంను దుర్భాషలాడుతూ చెప్పు చూపించడం అతని నీతిమాలిన చర్యకు నిదర్శనమని దుయ్యబట్టారు. అతనిపై క్రిమినల్‌ కేసు నమెదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్‌ నాయకులు మహ్మద్‌ బాబాఖాన్‌, రాజేందర్‌, బల్వంత్‌రెడ్డి, మాన్‌సింగ్‌, అశోక్‌, యాదయ్య, ముజాఫర్‌, ఎల్‌.రాజేశ్వర్‌, ఇబ్రాహిం, తిరుపతయ్య,నారాయణ, హరిచంద్‌ పాల్గొన్నారు.

సీఎంను దూషించడం సరికాదు

మర్పల్లి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దూషించిన మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌ను వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్‌ పార్టీ మండల సీనియర్‌ నాయకులు సురేష్‌ డిమాండ్‌ చేశాడు. బుధవారం మండల పరిధిలోని పట్లూర్‌ గ్రామంలో బాల్క సుమన్‌ దిష్టిబొమ్మకు పాడి కట్టి ఊరేగింపు నిర్వహించి పట్లూర్‌ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా సురేష్‌ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. గ్యారంటీ పథకాలు అమలు చేస్తే తమ పార్టీ ఉనికి ఇక ఉండదని భావించిన బీఆర్‌ఎస్‌ నాయకుడు బాల్క సుమన్‌ సీఎంను దూషించడం సరికాదన్నాడు. సుమన్‌ను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూత్‌ కాంగ్రెస్‌ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రశాంత్‌, మల్లయ్య, మహేష్‌, రాజు ఉన్నారు.



దోమ బాల్కసుమన్‌ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

వెంటనే అరెస్టు చేయాలి

దోమ : సీఎం రేవంత్‌రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌ను వెంటనే అరెస్టు చేయాలని బొంపల్లి గ్రామ కాంగ్రెస్‌ నేతలు డిమాండ్‌ చేశారు. బుధవారం మండలంలోని బొంపల్లిలో పరిగి, మహబూబ్‌నగర్‌ ప్రధాన రోడ్డుపై సుమన్‌ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల బీఆర్‌ఎస్‌ హయాంలో అక్రమంగా సంపాదించిన సొమ్ము చూసుకొని సుమన్‌ ఇష్టారీతిన సీఎంపై అవాకులు, చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. పదవి లేక బాల్క సుమన్‌కు పిచ్చిపట్టి సీఎంపై నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో ఇలాంటి వ్యక్తులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో బాల్‌రాజ్‌, రాములు, చంద్రశేఖర్‌, రమేష్‌, కలీంఖాన్‌, బషీర్‌, రమేష్‌, ఉదన్‌రావుపల్లి యాదయ్య, ప్రభాకర్‌ పాల్గొన్నారు.

దైవభక్తి అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న చర్చి ఫాస్టర్‌ వరకుమార్‌

మర్పల్లి: ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని రావులపల్లి మెథడిస్టు చర్చి ఫాస్టర్‌ వరకుమార్‌ అన్నారు. బుధవారం మండలంలోని రావులపల్లిలోని మెథడిస్టు చర్చి 7వ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్‌ వరకుమార్‌ మాట్లాడుతూ. దైవభక్తితో మానసిక ప్రశాంతత, మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం లేదా సాయంత్రం సమయంలో ఓ గంట పాటు దైవచింతన అలవర్చుకోవాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ దేవమ్మ అబ్రహం, వికారాబాద్‌ మెథడిస్టు డీఎస్‌ ఫాస్టర్‌ అల్‌మోస్టు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రానీయం



పాడైన బోరును పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కుల్కచర్ల: తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ రెడ్డి అన్నారు. బుధవారం కుల్కచర్ల పరిధిలోని అంగడిబజార్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మాజీ వార్డు సభ్యులు మోత్కూరు వెంకటేశ్‌ అధికారులకు చెప్పడంతో త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. గ్రామ పరిధిలో మిషన్‌ భగీరథ నీరు అందని కాలనీలకు ప్రత్యేకంగా బోరు ద్వారా నీటిని సరఫరా చేసే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ వ్యాధిపై అవగాహన

కొడంగల్‌ రూరల్‌ : ప్రమాదకర క్యాన్సర్‌ వ్యాధి శోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్‌ గైనకాలజిస్టు(డీజీఓ) నవత భీమగని సూచించారు. బుధవారం పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డబ్ల్యూఈసీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్యాన్సర్‌ మహమ్మారిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ మహిళలకు రొమ్ము క్యాన్సర్‌, గర్భస్థ క్యాన్సర్‌లతో పాటు ముందస్తుగా గుర్తించడం ద్వారా ఎలాంటి మందులు వాడితే తగ్గుతుందనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్‌ సాకేత్‌, కళాశాల ప్రిన్స్‌పాల్‌ జె.రాజారాం , డబ్ల్యూఈసీ కో ఆర్డినేటర్‌ హరిప్రియ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

సాంకేతిక రంగంపై ఆసక్తి పెంచుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

మండల విద్యాధికారి హరిశ్చందర్‌

పరిగి: సాంకేతిక రంగంపై ఆసక్తి పెంచుకోవాలని మండల విద్యాధికారి హరిశ్చందర్‌ సూచించారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల నంబర్‌1లో నేషనల్‌ సైన్స్‌డేను పురస్కరించుకుని విద్యార్థులకు కాంపిటీషన్స్‌ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విజ్ఞానశాస్త్రం గొప్పతనం, ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న శాస్త్రసాంకేతిక రంగాల అవసరాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే సాధించేలేని ఏది ఉండదన్నారు. ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఎంచుకుని చదివి ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిష్యులే గురువులైన వేళ

బొంరాస్‌పేట: నిత్యం తరగతి గదుల్లో ఉపాధ్యాయులచే పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. దుద్యాల మండల కేంద్రంలోని నేతాజీ విద్యానికేతన్‌ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. హెచ్‌ఎంగా రాఘవేందర్‌, ఎంఈఓగా ముదాసీర్‌, డీఈఓ రమేష్‌, పీఈటీగా శ్రీనిధ్‌గౌడ్‌, 13మంది ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, నిత్యం క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్వేత, రఘుయాదవ్‌, శ్రీనివాస్‌గౌడ్‌, జయశ్రీ, అన్వర్‌ తదితరులు ఉన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నగరవాటిక పనులు ప్రారంభం



నగరవాటిక పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్‌

వికారాబాద్‌ అర్బన్‌: పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ మంజుల అన్నారు. రూ.6 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో శివారెడ్డిపేట్‌ చెరువు దగ్గర మొక్కలు పెంచే నగరవాటిక పనులను కాంగ్రెస్‌ పార్టీ ఫ్లోర్‌ లీడర్‌ సుధాకర్‌ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నగరవాటిక కార్యక్రమం కింద మున్సిపాలిటీల పరిధిలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీకి రూ. 6లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో మొక్కలు పెంచి పచ్చదనం ఉట్టి పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కమిషనర్‌ జాకీర్‌ అహ్మద్‌, మున్సిపల్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ రమేష్‌కుమార్‌, కౌన్సిలర్‌ గాయిత్రి లక్ష్మణ్‌, వేణుగోపాల్‌ రెడ్డి, మురళి, నాయకులు మాలె లక్ష్మణ్‌ గుప్త తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్‌తో ప్రయోజనం

ఎస్‌ఐ ఆనంద్‌కుమార్‌



బాధితుడికి సెల్‌ఫోన్‌ అప్పగిస్తున్న ఎస్‌ఐ,పీసీలు

బంట్వారం: ఎవరైనా సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటే తక్షణమే సీఈఐఆర్‌ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని బంట్వారం ఎస్‌ఐ ఆనంద్‌కుమార్‌ సూచించారు. సుల్తాన్‌పూర్‌, సల్బత్తాపూర్‌ గ్రామాలకు చెందిన ఇద్దరి వ్యక్తుల సెల్‌ఫోన్లు పోవడంతో వారు ఇటీవల పోలీసులను సంప్రదించారు. ఈ క్రమంలో బంట్వారం పోలీసులు సీఈఐఆర్‌ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు మోదు చేసుకుని ,మొబైల్‌ ఫోన్లను ట్రేస్‌ చేసి కేసును ఛేదించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ఆనంద్‌కుమార్‌ బుధవారం ఠాణాలో బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగించారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించి సీఈఐఆర్‌ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. మొబైల్‌ ఐఎంఈఐ నంబర్‌తో పాటు ,ఆధార్‌ కార్డు , మీ సేవా రశీదు తప్పనిసరిగా జత చేయాలన్నారు. కేసును ఛేదించిన పీసీలు పరమేశ్వర్‌ ,శంకర్‌లను ఎస్‌ఐ అభినందించారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

యాలాల: గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని యాలాల గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్‌ మునీరొద్దీన్‌ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చావిడీ సమీపంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకులు రాజేందర్‌రెడ్డి, కోఆప్షన్‌ సభ్యుడు అక్బర్‌బాబా, నాయకులు నాగయ్య, మైనోద్దీన్‌, శేఖర్‌, అహ్మద్‌, చిన్న, చందు, లాలప్ప, నర్సింహులు, మోయిజ్‌, బషీర్‌ ఉన్నారు.

గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తా

మర్పల్లి: గ్రామంలోని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని గ్రామ ప్రత్యేకాధికారి తహసీల్దార్‌ గణేశ్‌ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సిరిపూరంలో పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామసభ నిర్వహించారు. మంగళవారం నుంచి గ్రామంలో పారిశుద్ధ్యంపై పక్షం రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్‌ కార్యక్రమం నిర్వహించనున్నమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి నాగేశ్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగ య్య, ఏఈఓ మహేష్‌, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

దోమ : గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని పంచాయతీ కార్యదర్శి హాలీం అన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని బొంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ.. ప్రతి వీధుల్లో పారిశుద్ధ్య సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేయించడమే కాకుండా వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, మాజీ సర్పంచ్‌ సురేశ్‌, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారుల దృష్టికి తీసుకురావాలి

మోమిన్‌పేట: గ్రామాల్లోని సమస్యలు ప్రత్యేకాధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్‌(ప్రత్యేకాధికారి) మనోహర్‌ చక్రవర్తి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అంరాధికుర్దు, అంరాధికలాన్‌ గ్రామ పంచాయతీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్‌ మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం నిర్వహణలో రాజీ పడకూడదన్నారు. ప్రతి 15రోజులకో సారి వాటర్‌ ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు.



యాలాల: గామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్‌ మునీరొద్దిన్‌ తదితరులు

పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలి

దౌల్తాబాద్‌: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీఓ రవీందర్‌ అన్నారు. బుధవారం గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. తిమ్మారెడ్డిపల్లిలో గ్రామసభ నిర్వహించి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 7 నుంచి 15 తేదీ వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పారిశుద్ధ్య నిర్వహణకే ప్రథమ ప్రాధాన్యం

కుల్కచర్ల: పారిశుద్ధ్య నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని కుల్కచర్ల మండల తహసీల్దార్‌ కుల్కచర్ల గ్రామ స్పెషల్‌ ఆఫీసర్‌ మురళీధర్‌ అన్నారు. బుధవారం పంచాయతీ కార్మికులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7వ తేదీ నుంచి 15 వరకు స్పెషల్‌ శానిటేషన్‌ డ్రైవ్‌ను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కావునా కార్మికులందరూ వారం రోజుల పాటుగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు

అనంతగిరి: ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం వికారాబాద్‌ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభించారు. గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



మర్పల్లి: పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి గణేశ్‌

ఈ సందర్భంగా పులుమద్దిలో జరిగిన గ్రామసభలో ప్రత్యేకాధికారి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుభాషిణి హాజరై మాట్లాడుతూ.. రోడ్లు, మురుగుకాల్వలు, నీటి ట్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలన్నింటి శుభ్రం చేయాలన్నారు. అత్వెల్లి, మదన్‌పల్లిలో ఎంపీడీఓ సత్తయ్య, గొట్టిముక్కలో తహసీల్దార్‌ లక్ష్మీనారాయణ, పులుసుమామిడి, పాతూర్‌లో ఏఓ జ్యోతి, మైలార్‌దేవరాంపల్లిలో ఆర్‌డబ్ల్యూఎస్‌ ఏఈ రవి, రాళ్లచిట్టంపల్లిలో ఏఈ అనంత్‌రెడ్డి, ఎర్రవల్లిలో ఇరిగేషన్‌ ఏఈ వరప్రసాద్‌లు పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో చాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఎఫ్‌ఏలు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్‌ డ్రైవ్‌

బంట్వారం: పారిశుద్ధ్యంపై బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లో బుధవారం ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు స్పెషల్‌ డ్రైవ్‌ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి రోజు పలు అంశాలపై చర్చించిన స్పెషల్‌ ఆఫీసర్లు జీపీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో స్పెషల్‌ ఆఫీసర్లు ప్రవీణ్‌కుమార్‌,ఆశాజ్యోతి ,శ్రీనివాస్‌రావు , విజయ్‌ కుమార్‌, వేణుమాధవ్‌ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

కుల్కచర్ల: గ్రామంలోని సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలని మండల విద్యాధికారి, చెల్లాపూర్‌ గ్రామ ప్రత్యేకాధికారి హబీబ్‌ అహ్మద్‌ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా అధికారుల సూచనలకు అనుగుణంగా గ్రా మంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, సమస్య ల పరిష్కారానికి అందరూ సహకరించాలని కోరారు. త్వరలో నిర్వహించనున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.